క్లుప్తంగా

కూర్మావతారంలో జగన్నాథస్వామి



ఇంద్రద్యుమ్న హాలు వద్ద ప్రత్యేక అలంకరణలో జగన్నాథస్వామి

అగనంపూడి: జగన్నాథుడు సోమవారం కూర్మావతారంలో దర్శనమిచ్చారు. అగనంపూడిలో జగన్నాథస్వామి ఆలయ రథోత్సవాల్లో భాగంగా స్వామి వారిని అర్చకులు గురు సంతోష్ కూర్మావతారంలో అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. సుభద్ర, బలభద్ర సమేతుడైన స్వామిని దర్శించుకుని, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

డ్రైనేజీలో పడిపోయిన ఆవు

బయటకు తీసి రక్షించిన జీవీఎంసీ సిబ్బంది, స్థానికులు



ఆవును బయటికి తీస్తున్న జీవీఎంసీ సిబ్బంది, స్థానికులు

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు ఉక్కు జనరల్ ఆస్పత్రి ప్రధాన రహదారిలోని డ్రైనేజీలో ఆవు కాలు జారి పడిపోయింది. డ్రైనేజీ ఇరుగ్గా ఉండడంతో కనీసం కదలడానికి వీలులేక ఆవు డ్రైనేజీ నుంచి బయటికి రావడానికి ఇబ్బంది పడింది. ఆవును గమనించిన స్థానికులు జీవీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, వార్డు కార్యదర్శి కనకేశ్వరరావుల సహకారంతో బయటికి తీశారు. కార్యక్రమంలో ప్రజారోగ్యశాఖ సిబ్బంది ఎం.రమేష్, ఎం.గాంధీ, జి.ఈశ్వరరావు, చిరంజీవి, రమణ పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల విస్తృత తనిఖీ



స్టీల్‌ప్లాంట్ రహదారిలో బస్సులను తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాసరావు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ పోలీసులు సోమవారం స్కూల్, కాలేజి బస్సులను విస్తృతంగా తనిఖీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ బాగ్చీ ఆదేశాల మేరకు స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ సీఐ వి.శ్రీనివాసరావు స్టీల్‌ప్లాంట్ రహదారుల్లో ప్రయాణిస్తున్న అన్ని బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సు పర్మిట్, ట్యాక్స్‌కు సంబంధించిన పత్రాలను పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న బస్సులను విడిచి పెట్టారు. ట్యాక్స్ సమయం గడిచినా రెన్యువల్ చేయని బస్సులను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామన్నారు.

ఏబీపీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నాగార్జున రాజు



అక్కిరెడ్డిపాలెం: అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా 69వ వార్డు నాతయ్యపాలెంకు చెందిన చరపాక నాగార్జున రాజు నియమితులయ్యారు. చీరాలలో నిర్వహించిన కార్యక్రమంలో 2024–26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాగార్జున రాజు షీలానగర్ అయ్యప్ప స్వామి ఆలయంలోని శ్రీ మణికంఠ జ్యోతి సేవా సంఘం వ్యవస్థాపకుడిగా 22 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం సేవా సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

మీ స్మృతిలో.. మీ బాటలో..

వైఎస్ఆర్.. ఆ పేరు తలచుకుంటే నేటికీ ప్రతీ మదిలో ఓ ఆత్మీయభావన కదలాడుతుంది. సంక్షేమానికి చిరునామాగా నిలిచి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతపై అభిమానం వెల్లువలా జాలువారుతూనే ఉంటుంది. అందుకు నిదర్శనమే ఆ మహనీయుని జయంతి వేళ నిర్వహించిన సేవా కార్యక్రమాలు. మీ స్మృతిలో.. మీ బాటలోనే మేం అంటూ నియోజకవర్గంలో వాడవాడలా సేవా నివాళులర్పించారు. రాజన్నా..నీవు లేకున్నా నీ కీర్తి శాశ్వతమంటూ అంజలి ఘటించారు.

- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి
- మహానేతకు మనసారా సేవా నివాళి



పాత గాజువాక జంక్షన్‌లో వైఎస్ విగ్రహం వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



70వ వార్డులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఉరుకూటి చందు తదితరులు

గాజువాక: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని గాజువాక ప్రాంతంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పలువురు కార్పొరేటర్లు, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు వైఎస్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- 67వ వార్డు పాతగాజువాక జంక్షన్‌లో డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కేక్ కట్ చేశారు. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, నాయకులు గుడివాడ లతీష్, పల్లా పెంటారావు, ఎస్ఎండీ గౌస్, మహేష్‌రెడ్డి, నక్క రమణ, బోగాది సన్యాసిరావు, సిరట్ల శ్రీనివాస్, ధర్మాల శ్రీనివాసరావు, కటికల కల్పన, అచ్చంనాయుడు, రామలక్ష్మి, అన్నపూర్ణ, సూర్య, బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ, మళ్ల చిన్న, పెద్దరెడ్డి, జీలకర్ర నాగేంద్ర, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డు నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, మంగునాయుడు, ఇరోతి గణేష్, రాంబాబు, ఎల్‌వీ రమణ, అప్పలరాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.
- 66వ వార్డు గాజువాక మెయిన్ రోడ్‌లోని బీసీ రోడ్ కూడలిలో వైఎస్ విగ్రహానికి కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, కరణం వేణుగోపాలరావు, పేరం రామకృష్ణారెడ్డి, షఫీ, కుప్పిల సత్యనారాయణ, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.
- 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు ఆధ్వర్యంలో డ్రైవర్స్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. నాయకులు నీలాతి అచ్చిబాబు, బాబులు నాయుడు, కేఎస్ నాయుడు, ఐఎస్ఎన్ రాజు, చట్టి అప్పలరాజు, నీలకంఠం, రమణ, చట్టి అప్పలనాయుడు, నాని, జామి శ్రీను, ఈశ్వరరావు, గొలగాని శ్రీను, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.
- 72వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చినగంట్యాడలోని వైఎస్ చిత్రపటానికి, శ్రీనగర్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాజాన వెంకటరావు, మధుసూదన్ రెడ్డి, ఆర్డీసీ రాజు, రామిరెడ్డి, ఆదిలక్ష్మి, జానకి, కుమార్ సాయి, జగన్, శ్రీరాములు, మింది వెంకటరావు, స్వామినాయుడు, మధు తదితరులు పాల్గొన్నారు.
- పెదగంట్యాడ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేమని వైఎస్సార్‌సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. పెదగంట్యాడ జంక్షన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంపంగి ఈశ్వరరావు, సుమన్‌రెడ్డి, జి. రాము, రాజారావు తదితరులు పాల్గొన్నారు.
- 74వ వార్డులో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఫైర్‌స్టేషన్ ఎదురుగా ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎన్వై నాయుడు, ఎస్.రాజారావు, రామలక్ష్మి,శీకు రమణ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.
- 65వ వారు కాకతీయ జంక్షన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, మంగునాయుడు, ఇరోతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.
- స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి పాల్గొని వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పల్లా చినతల్లి, రాజాన వెంకటరావు, గొందేశి మహేశ్వరరెడ్డి, నక్క వెంకటరమణ, పెదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: 87వ వార్డు కణితి గాంధీ బొమ్మ కూడలిలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య పాల్గొని, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద మహిళలకు చీరలు, పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకుడు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్, సిరపు పాపారావు, బొండా గోవిందరాజులు, బొడ్డ సన్యాసిరావు, ప్రగడ శంకరరావు, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పడు తదితరులు పాల్గొన్నారు.

- 86వ వార్డు కూర్మన్నపాలెం కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 87వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, జేసీఎస్ కో–ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, కోమటి రమాదేవి, చిత్రాడ వెంకటరమణ, వడ్లపూడి ఈశ్వరరావు, కాండ్రేగుల రమణ, జెర్రిపోతుల ఈశ్వరరావు, వాండ్రాసి వెంకటరావు, కోనేటి పారిపల్లి, నమ్మి ప్రసాద్, జల్లు బాబ్జి, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.
- 86వ వార్డు కూర్మన్నపాలెంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు సారథ్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వార్డు అధ్యక్షుడు వెలుగుల పరశురామ్, చేగొండి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ రామచంద్రరాజు, శ్రీనివాస్ పట్నాయక్, నిర్మల, మాటూరి శ్రీనివాసరావు, భూపతిరాజు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.
- 88వ వార్డు దువ్వాడ సెక్టార్–1లో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి గండ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. నాయకులు వాడపల్లి రామచంద్రరాజు, సర్వసిద్ధి బొరయ్యనాయుడు, నారపిని అప్పలరాజు, బొట్టా ముత్యాలు, మళ్ల నూక అప్పారావు, అనిల్, పల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.
- 87వ వార్డు మోర్ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో గాజువాక మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొడ్డ గోవింద్ పేదలకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాడపల్లి రామచంద్రరాజు, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ సన్యాసిరావు, ప్రగడ శ్రీనివాసరావు, ఆడారి శ్రీను, పి.సంతోష్, డి.నరసింహమూర్తి, చిత్రాడ రాజు, కె.నారాయణ ఎల్ఐసీ నాయుడు పాల్గొన్నారు.

ఉక్కునగరం: స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. స్మృత్యంజలి పార్కు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, కర్రి దాలినాయుడు, డి.సంపూర్ణం, విజయకుమార్, వై.కోటి, ఎస్.వి.ఎస్.అప్పారావు, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొని, నివాళులు అర్పించారు.

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు మింది జెడ్పీ హైస్కూల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, నేప్‌కిన్, స్టేషనరీ కిట్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, పార్టీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్, నాయకులు ఈటి శ్యామలరావు, సంద్రాన నూకరాజు, సురేష్, వెంకట్రావు, ఈటి శ్రీరాములు, వర్రి వెంకటరావు, శ్యాంబాబు పాల్గొన్నారు.

- 69వ వార్డు తుంగ్లాంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాకి అప్పల రెడ్డి, అంగ బాబూరావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



కుర్మన్నపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



పెదగంట్యాడ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తిప్పల దేవన్‌రెడ్డి, వంశీరెడ్డి



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి



72వ వార్డులో వైఎస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సిరట్ల శ్రీనివాస్, రాజాన వెంకటరావు తదితరులు



65వ వార్డులో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు



వైఎస్సార్ విగ్రహానికి అంజలి ఘటిస్తున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



తుంగ్లాంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వార్డు అధ్యక్షుడు బోగాది



87వ వార్డు కణితిలో పేదలకు చీరలు, పళ్లు, రొట్టెలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి



66వ వార్డులో వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్



86వ వార్డు కూర్మన్నపాలెంలో కేక్ కట్ చేస్తున్న దామా సుబ్బారావు



దువ్వాడ సెక్టార్–1లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కనకమహాలక్ష్మినాయుడు



స్టీల్‌ప్లాంట్ స్మృత్యంజలి పార్కు వద్ద ..

ఉక్కు ఉద్యోగుల పీఎఫ్ సమస్యలపై వినతి



పీఎఫ్ రీజనల్ కమిషనర్‌కు శాలువా కప్పి అభినందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల హయ్యర్ పెన్షన్‌పై నగదు బదిలీ అయినప్పటికీ దానికి సంబంధించిన పెన్షన్ రాకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని స్టీల్‌ప్లాంట్ పీఎఫ్ ట్రస్ట్ సభ్యులు రీజనల్ పీఎఫ్ కమిషనర్ విజయకుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. నగరంలోని పీఎఫ్ కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిసిన సభ్యులు, అర్హత వచ్చిన తర్వాత పెన్షన్ దరఖాస్తు అమలు సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి స్టీల్‌ప్లాంట్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. దీనిపై పీఎఫ్ కమిషనర్ మాట్లాడుతూ హయ్యర్ పెన్షన్ అంశంపై పీఎఫ్ హెడ్ ఆఫీసు నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉందన్నారు. పీఎఫ్ జమ అంశంపై ఉక్కు యాజమాన్యంతో మాట్లాడతానని తెలిపారు. త్వరలోనే స్టీల్‌ప్లాంట్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఆయన్ను కలిసిన వారిలో నరేష్‌కుమార్, చీకటి శ్రీనివాస్, రామచంద్రరావు, సైన్యూ బాబు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయంలో వయోజన బీసీజీ శిబిరం



జోనల్ కమిషనర్‌కు టీకా వేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

గాజువాక: గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో సోమవారం వయోజన బీసీజీ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడుకు, సహాయ ప్రజారోగ్యాధికారి డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్ సహా పలువురికి బీసీజీ ఇంజక్షన్లు వేశారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు గల వారికి, 18 ఏళ్లు దాటి సుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, గతంలో గాని, ప్రస్తుతం గాని ధూమపానం అలవాటు ఉన్నవారికి, గడిచిన ఐదేళ్లలో టీబీ వ్యాధి సోకి తగ్గిన వారు, గత మూడేళ్లలో టీబీ వ్యాధితో బాధపడుతున్న వారి ఇళ్లలో 18 ఏళ్లు దాటిన వారికి, బీఎంఐ 18 కంటే తక్కువ ఉన్న వారికి ఈ టీకా వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో పి.నాగ అప్పారావు, వివిధ విభాగాల సిబ్బంది రత్నాలు, రేణుకాదేవి, తలుపులమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

గాజువాక: అజినోమోట బయోఫార్మా సర్వీసెస్‌లో వివిధ ఉద్యోగాల భర్తీకి స్థానిక టీఎస్సార్, టీబీకే డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్టు కళాశాల ఛైర్మన్ టి.బలరామకృష్ణ తెలిపారు. ఇంటర్వ్యూలు ఉదయం పది గంటలకు ప్రారంభమవుతాయని తెలియజేశారు. బీఎస్సీ, ఎమ్మెస్సీలలో కెమిస్ట్రీ ఉత్తీర్ణులైన గాజువాక పరిసర ప్రాంతాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బాలిక హంతకుడిని కఠినంగా శిక్షించాలి

గాజువాక: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని కొప్పగుండుపాలెంలో 9వ తరగతి విద్యార్థినిని కిరాతకంగా హత్య చేసిన సురేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని పౌర హక్కుల సంఘం మాజీ అధ్యక్షుడు తుంపాల శ్రీరామ్మూర్తి కోరారు. సత్వరమే విచారణ జరిపి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కేసు విషయంలో నిందితుడి కుటుంబ సభ్యులను కూడా విచారించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారి జులాయిగా తిరుగుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ నిఘా ఉంచాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి దృష్టికి 'ఉక్కు' సమస్యలు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ నష్టాలకు ఉద్యోగులను బాధ్యులను చేయడం తగదని ఉక్కు అధికారుల సంఘం (సీ) నాయకులు తెలిపారు. కేంద్ర ఉక్కు శాఖ, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి బి. శ్రీనివాస వర్మను సీ నాయకులు సోమవారం కలిసి ప్లాంట్ పరిస్థితిని వివరించారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా కర్మాగారం పూర్తి స్థాయి లాభాల్లోకి వస్తుందన్నారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ త్వరలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శిస్తానన్నారు. యాజమాన్యం, ఉద్యోగ సంఘాలతో చర్చించి ఉక్కు మంత్రి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సీ అధ్యక్షుడు కాటం చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కె.వి.డి. ప్రసాద్, ఉపాధ్యక్షుడు సీహెచ్.వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి ఆర్. నరసింహులు ఉన్నారు.

క్లాప్ ఆటో లోడర్ల ఆందోళన

వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్



ఆందోళనకు దిగిన ఆటో లోడర్ కార్మికులు

గాజువాక: పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాజువాక జోన్‌కు చెందిన క్లాప్ ఆటో లోడర్ కార్మికులు ఆందోళన నిర్వహించారు. జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయం పక్కన గల యార్డులో ఆటోలను నిలిపివేసి నిరసన చేపట్టారు. జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావు మాట్లాడుతూ కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోతే కుటుంబాలు ఎలా నడుస్తాయో అధికారులు ఆలోచించాలన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని కోరారు. కాగా, ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ సన్యాసిరావు కార్మికులతో మాట్లాడారు. కార్మికుల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్‌ను ఆందోళనకారుల వద్దకు పిలిపించి మాట్లాడారు. జీతాలు వెంటనే చెల్లించకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుధీర్ కుమార్, వరలక్ష్మి, అనిల్, రాజునాయుడు, ధనరాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ నూతన కమిటీ ఎన్నిక

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు క్వారీ రోడ్డు దయాల్‌నగర్ గ్రామ అధ్యక్షునిగా డాక్టర్ ఎస్.రాజారావు ఎన్నికయ్యారు. వార్డు పరిధిలోని నూకాంబిక అమ్మవారి ఆలయ ఆవరణలో కమిటీ గౌరవాధ్యక్షుడు చదరం మురళీ కృష్ణ సమక్షంలో కొత్త కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సీకు రమణ, నంబూరి వెంకటరావు, కందుల వెంకట మహాలక్ష్మీ నాయుడు, గండిబోయన తాతారావు, కొమ్మనాపల్లి చిన్నారావు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా పతివాడ జయకృష్ణ, జాయింట్ సెక్రటరీగా ఏక బాపయ్యనాయుడు, కోశాధికారిగా రెడ్డి కృష్ణారావు, జాయింట్ కోశాధికారిగా ఆడారి సూరి అప్పారావు, లీగల్ సలహాదారుగా పెంటకోట శంకరరావుతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులును ఎన్నుకున్నారు. కొత్త కమిటీతో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త తిప్పల రమణారెడ్డి ప్రమాణం చేయించారు.

ఫిజియో థెరపీతో ఆరోగ్యం మెరుగు

అక్కిరెడ్డిపాలెం: ఉపాధ్యాయుల ఆరోగ్య సమస్యలను ఫిజియో థెరపీ ద్వారా దూరం చేయవచ్చని గాజువాక ఎంఈవో–1 విశ్వనాథం అన్నా రు. గాజువాక పరిధిలోని జెడ్పీ హైస్కూల్స్, ఎంపీపీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిజామ్స్ ఫిజియోథెరపీ ఇన్‌స్టిట్యూట్ నుంచి వచ్చిన ఫిజియోథెరపిస్టులు రమేష్, మహేకుమార్ శిక్షణ ఇచ్చారు. మింది జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వెన్ను నొప్పి, కండరాల నొప్పులతో బాధపడుతున్నారన్నారు. వీటిని అధిగమించేందుకు వాడే పెయిన్ కిల్లర్స్ వాడకం వల్ల వచ్చే ఇబ్బందులు తెలిపారు. ఈ సమస్యలను ఫిజి యోథెరపీతో ఎలా నివారించవచ్చో తెలియజేశారు. ఎంఈవో–2 సునీత, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉక్కు ఉన్నతాధికారులు తమ విరాళాలు వెల్లడించాలి'

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులను విరాళాలు అడుగుతున్న ఉన్నతాధికారులు ముందు తమ విరాళాలు వెల్లడించాలని స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ గుర్తింపు అసోసియేషన్ కార్యదర్శి ఎస్. మోహన్‌బాబు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ యాజమాన్యం సర్క్యులర్ ఉక్కు చరిత్రలో మాయని మచ్చవంటిదన్నారు. ప్లాంట్ ప్రస్తుత పరిస్థితికి కారణం కార్మికులు కాదని, యాజమాన్యం లోపమని దుయ్యబట్టారు. ఇప్పటికే జీతాలు సక్రమంగా చెల్లించకుండా అర జీతాలు చెల్లించే యాజమాన్యం ఈ విధంగా ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. వెంటనే సర్క్యులర్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

'యాజమాన్యం ఉత్తర్వులు ఉపసంహరించాలి'

ఉక్కునగరం: కార్మికులపై దాడి చేసే విధంగా యాజమాన్యం సోమవారం జారీ చేసిన రెండు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, అధ్యక్షుడు వై.టి.దాస్ డిమాండ్ చేశారు. సాయంత్రం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులను తాగుబోతులుగా చిత్రిస్తూ సర్క్యులర్ ఇవ్వడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్లాంట్ ఈ పరిస్థితికి రావడానికి ప్రభుత్వం, స్టీల్ యాజమాన్యం తప్ప కార్మికులు కాదన్నారు. కార్మికులు త్యాగాలు చేస్తే రేపటి నుంచి మూడు బ్లాస్ట్‌ఫర్నేస్‌లు నడిపి ఉత్పత్తి చేయడానికి యాజమాన్యం సిద్ధంగా ఉందా అని ప్రశ్నించారు. నాయకులు శ్రీనివాసరాజు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.